# బాల్య వివాహాలు



చిన్నతనంలో జరిగే వివాహాలను బాల్య వివాహం అంటారు. అనగా ఆడపిల్లలకు 18 సంవత్సరాల లోపు, మగ పిల్లలకు 21 సంవత్సరాల లోపు పెళ్ళి చేస్తే దానిని బాల్య వివాహం అంటారు. ఇది చట్ట రీత్యా నేరం.


**ఉద్దేశం:**

బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని, బాల్య వివాహాలు జరుగకుండా అవగాహన కల్పిస్తారు.

**ఆశించిన ఫలితం :**

1. బాల్య వివాహాలు చేయడం ఆపేస్తారు.
2. ప్రసూతి మరణాలు, చిన్నపిల్లల మరణాలు తగ్గుతాయి
3. బాల్య వివాహ నిషేధ చట్టం గురించి తెలుసుకుంటారు.

: లఘు చిత్ర ప్రదర్శన



**లఘు చిత్ర వివరణ: (బాల్య వివాహం) 5 ని॥లు**

రామచంద్రాపురం అనే గ్రామంలో మాయ (13 సం॥లు), గీత (13 సం॥లు) అనే ఇద్దరు ప్రాణ స్నేహితురాళ్ళు ఉండేవారు. వీరు ఆట పాటల్లోనూ, చదువు సంధ్యల్లోనూ ముందుండేవారు. ఒకరోజు మాయ వాళ్ళ అమ్మా నాన్న మాయకు పెళ్ళి చేయాలని నిర్ణయిస్తారు. ఆ విషయం తెలుసుకున్న గీత ఇప్పుడు మన వయస్సు 13 సంవత్సరాలే కదా ఎందుకు నీకు ఇంత తొందరగా పెళ్ళి అని మాయను అమాయకంగా అడుగుతుంది. మా అమ్మకు కూడా అదే వయస్సులో పెళ్ళి జరిగిందట, ఇది మంచి సంబంధం అంటా, ఇది పోతే మళ్ళీ ఇలాంటి సంబంధం దొరకదని అమ్మ చెప్పింది అని మాయ గీతతో చెబుతుంది. తర్వాత మాయకు పెళ్ళి జరుగుతుంది. అత్తాగారింటికి వెళ్ళిపోతుంది.

6 సంవత్సరాల తర్వాత గీత మాయ వాళ్ళ ఇంటికి వెళుతుంది. అపుడు మాయ అనారోగ్యంతో మంచాన పడి ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత మాయ చనిపోతుంది. ఎందుకలా జరిగిందని తెలుసుకుంటే, బాల్య వివాహం వల్ల అబార్షన్లు జరిగి రక్తహీనత వచ్చి అనారోగ్యం పాలై చనిపోయిందని తెలుసుకుంటుంది. అప్పుడు గీత ఇంకెవ్వరూ మాయ లాగా చనిపోకూడదని నిర్ణయించుకొని గ్రామీణ ప్రాంతంలోని గ్రామస్తులకు, మహిళలకు మరియు కిషోర బాలికలకు అవగాహన కల్పిస్తూ, బాల్యవివాహాలు జరుగకుండా ప్రజలను చైతన్యపరుస్తూ ఉంటుంది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని సరైన వయస్సులో వివాహం చేసుకున్న గీత భర్త, బిడ్డతో సంతోషకరమైన జీవితం గడుపుతూ ఉంటుంది.

- చర్చ :
ఎవరెవరి పెళ్లి ఏ వయస్సు లో జరిగింది

పెళ్లి జరిగిన తరవాత కష్టనష్టాలు

బాల్య వివాహర్లు జరిగినప్పటించి జరిగిన కష్టాలు /నష్టాలు

## బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు :-

- మానసికంగా మరియు శారీరకంగా ఎదుగుదల లేకపోవడం వలన మాతా - శిశు మరణాలకు దారి తీయడం
- అంగవైకల్యం గల పిల్లలు పుట్టడం
- గర్భస్రావాలకు దారి తీయడం
- రక్తహీనత, శారీరక ఎదుగుదల లోపించడం.
- గర్భసంచి తొలగించడం
- మొత్తంగా సమాజ పురోభివృద్ధికి ఈ బాల్య వివాహాలు అడ్డంగా మారుతున్నాయి

## బాల్య వివాహాలు ఎందుకు జరుగుతున్నాయి :-

- పేదరికం వలన,
- కులాచారాల పట్టింపులు ఉండడం వలన,
- నిరక్షరాస్యత వలన, ఎక్కువ మంది ఆడపిల్లలు కలిగి ఉంటే
- తల్లి దండ్రులు లేకపోవడం వల్ల బంధువుల దగ్గర/ఇతరుల సంరక్షణలో పెరుగుతున్న పిల్లలు,
- మేనరికం వలన
- మంచి సంబంధం పోతే దొరకదు అనే భావన
- చదువు మధ్యలోనే ఆపేయడం వలన
- వృద్ధులైన అమ్మమ్మ/ నాయినమ్మ/ తాతల ముందు పెళ్ళి చేయాలనే భావన
- సినిమాల ప్రభావం తమ పిల్లలపై పడుతుందని ఆందోళన



## బాల్య వివాహాల నిషేధ చట్టం - 2006 G.O.MS.No: 13/2012 చట్టం ఏమి చెబుతుంది.

బాల్య వివాహాలను నిషేధిస్తూ 2006లో వచ్చిన అమలు, విధి విధానాలను బాధ్యులైన అధికారులు, బాల్య వివాహ నిషేధ కమిటీల ఏర్పాటు తదితర అంశాలను ఈ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా తెలిపారు. ఈ ఉత్తర్వుల వల్ల బాల్య వివాహాలను ఆపే అదికారాలను కమిటీలకు, నిషేధ అధికారులకు వర్తింప చేసారు.

## చట్టం వివరణ మరియు శిక్షలు, ఎవరెవరికి ము.. అంశాలు

చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి జరిగే ఎటువంటి వివాహమైన బాల్య వివాహంగా పరిగణించబడుతుంది. దీనికి చట్ట ప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్షరూపాయల జరిమానా విధించబడుతుంది.

తల్లి దండ్రులు, బాల్య వివాహానికి సహకరించిన వారు అనగా పూజారులు (అయ్యగార్లు/పంతుళ్ళు) ఖాజీలు, పాస్టర్స్/ఫాదర్స్, యువజన సంఘాలు, కుల పెద్దలు, రాజకీయనాయకులు గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు మొదలగు వారు శిక్షార్హులు.



## G.Ms No 13 ప్రకారం

# గ్రామ స్థాయి బాల్య వివాహ నిరోధక మరియు పర్యవేక్షణ కమిటీ


1. గ్రామ సర్పంచ్----- చైర్మన్
2. అంగన్వాడీ టీచర్-- కన్వీనర్
3. ఎన్నుకోబడిన మహిళా వార్డ్ సభ్యురాలు—సభ్యులు
4. పంచాయత్ కార్యదర్శి -- సభ్యులు
5. వి ఆర్ ఓ (VRO)-- సభ్యులు
6. స్థానిక పాఠశాల ఉపాధ్యక్షుడు -- సభ్యులు
7. గ్రామ సమఖ్య  సభ్యురాలు -- సభ్యులు
8. స్వచ్ఛంధ సంస్థ సభ్యులు -- సభ్యులు
9. యువజన సంఘం సభ్యురాలు -- సభ్యులు
10. గ్రామ స్థాయి అధికారులు  సభ్యులు -- సభ్యులు
11. ANM-- సభ్యులు
12. ఆశ-- సభ్యులు


# బాల్య వివాహ నిరోధక అధికారులు


**CMPOs**

- జిల్లా కలెక్టర్
- ఆర్.డి.ఓ(R D O)
- తహసిల్దార్
- పంచాయతి కార్యదర్శి
- VRO
- CDPO(W&CWD)
- సూపర్ వైసర్

మగవారి వయస్సు **21** సంత్సరములు, ఆడవారి వయస్సు **18** సంత్సరములు పూర్తి కాక అవకపోతే అది బాల్యవివాహము, మరి నిర్ధారించడం ఎలా








**బోనఫైడ్ సర్టిఫికెట్**
**జన్మదిన ధృవీకరణ పత్రం**
**పాస్ పోర్ట్**

**పదవ తరగతి సర్టిఫికెట్** **టీ సి**

అమ్మాయి/అబ్బాయి చదువుకోని వారైతే ఎలాంటి సర్టిఫికెట్ లేక పోతే వయస్సు నిర్ధారణ కొరకు వైద్య పరిక్ష చేయించాలి.

# ఇవి వయస్సు నిర్ధారణగా తీసుకోరాదు



* ఆధార్ కార్డు
* ఓటర్ కార్డు
* సర్పంచ్ ద్వార నిర్ధారణ పత్రం




* రేషన్ కార్డు

# బాల్యవివాహం నిలుపుటకు వెళ్ళినప్పుడు ఎదురయ్యే సమస్యలు





* గ్రామస్థుల నుండి ప్రతిఘటన
* సర్పంచ్ సహకరించక పోవడం
* వయస్సు నిర్ధారణ పత్రాలు చూపించకపోవడం
* దొంగ సర్టిఫికెట్ సృష్టించడం
* అసలు పెళ్ళి చేయడం లేదు వేరే శుభకార్యం అని దబాయించడం
* పెళ్లి పెద్దలు తల్లితండ్రులు చనిపోతామని బెదిరించడం
* కొన్ని సందర్భాలలో భౌతిక దాడులకు దిగడం
* పెళ్లి ఆపేస్తే జరిగిన ఖర్చులు ఎవరు భరిస్తారు అని వాదించడం
* అబ్బాయి తరపువారు కట్నం డబ్బు వెనక్కి ఇవ్వము అని మొరాయించడం

ఇరు వర్గాల పెద్దలకి కౌన్సెలింగ్ నిర్వహించడం



అమ్మాయికి కౌన్సెలింగ్ అవసరమైతే హోం కి తరలించి పునరావాసం కల్పించడం

ముగింపు: బాల్య వివాహాలు జరగడం వలన జరిగే అనర్ధాల పై అందరికీ అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరుగకుండా చర్యలు తీసుకునేటట్లు అందరితో ప్రతిజ్ఞ చేయించాలి.



ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో
ఎక్కడ భద్రత ఉంటుందో
ఎక్కడ సగర్వాంగా నిలబడగలమో
ఎక్కడ చదువు విజ్ఞానం మూఢ నమ్మకాలతో
ఇంకిపోదో
అదే ఉన్నత ప్రమాణాలతో వుండే జీవితం
అని శ్రీ రవీంద్ర నాథ్ టాగోర్ గారు గీతాంజలి లో
పేర్కొన్నారు

అటువంటి పరిస్థితులు కల్పించడానికి అందరం
కలసి
పని చేద్దాం

**ధన్యవాదాలు**



# బాల్య వివాహాలు పూర్తి వివరములు

సాంప్రదాయాల పేరున కొనసాగుతున్న మూఢాచారం,
ఏంతో వేగంగా అభివృద్ధి వేపున
దూసుకుపోతున్నామని
అనుకుంటున్నా మన గణాంకాల ప్రకారం ఈ జాడ్యం
నుండి
బయటపడలేదని రుజువు అవుతోంది.

సంక్షేమ పథకాలు మరియు చట్టాల అమలులోని
జాప్యం
పిల్లలకి, ఆడవారికి రక్షణ కల్పించడంలో వైఫల్యం,
మన ఆలోచన
విధానములో పూర్తి స్థాయిలో మార్పు రాకపోవడం వల్ల

| స్థానం | దేశం | శాతం |
| --- | --- | --- |
| 1 | నైజేరియా | 76.6 |
| 2 | చాద్ | 71.5 |
| 3 | బంగ్లాదేశ్ | 68.7 |
| 4 | మాలి | 65.4 |
| 5 | గునియా | 64.5 |
| 6 | ఆఫ్రికా | 57.0 |
| 7 | నేపాల్ | 56.1 |
| 8 | ముగాంబియా | 55.9 |
| 9 | ఉగాండా | 54.1 |
| 10 | బుర్కినా ఫాసో | 51.9 |
| 11 | ఇండియా | 50.0 |

ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న మొదటి **20** దేశాలలో మనం **11**వ స్థానంలో ఉన్నాం.
ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో **29**వ స్థానంలో ఉన్నాం.
దక్షిణ భారత దేశంలో మొదటి స్థానంలో, బాల్య వివాహాలకి ప్రసిద్ధి గాంచిన రాజస్తాన్ కి దగ్గరగా **49%**తో దేశంలో **3వ** స్థానంలో ఉన్నాం

**Reference :**
**International Centre for Research on Women**

ప్రతి జిల్లాలలో సగటున సంవత్సరానికి **3,000** వరకు బాల్య వివాహాలు జరుగుతున్నట్టుగా అంచనా.

అంటె, దాదాప్పుగా **లక్ష** బాల్య వివాహాలు ప్రతి సంవత్సరం మన రాష్ట్రంలో ఈ రోజుకు కూడ జరగుతున్నాయి.

బాల్య వివాహాలు జరపుతున్నవారు కాని,
వాటిని నివారించాల్సిన అధికారులు కాని తెల్వకపోవడం వల్ల
బాల్య వివాహాల సంఖ్య ఇంకా ఎక్కువగానే వుంటుంది.





**“UNICEF” United Nations International Children's Emergency Fund,(యునిసెఫ్)** తాజా నివేదిక ఆధారంగా అన్ని దేశలలో కంటె మనదేశంలోనే బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్లు పేర్కొన్నది.

ప్రపంచంలో జరుగుతున్న వివాహాలలో మూడింట ఒక వంతు భారతదేశం లోనే జరుగుతున్నట్లు అంటే ప్రపంచంలోని ప్రతి ముగ్గురు బాల్య వదువులలో ఖచ్చితంగా మన దేశానికి చెందిన బాలిక వొకరు వుంటారు, ప్రపంచ వ్యాప్తంగా జరిగే బాల్య వివాహలలో **42%** దక్షిణ ఆసియాలోనే జరుగుతున్నట్లు పేర్కొన్నది.

**UNICEF** నివేదిక ప్రకారం ఈ రోజుకి మన దేశంలో వివాహ వయస్సు సగటున **15.5** సంవత్సరములుగా నమోదు అయ్యింది. యిదే విదంగా మనం  పని చేస్తే ప్రతి సం!! **1%** బాల్య వివాహాలు తగ్గించగలుగుతామని ఈ పరిస్థితి ఈ విధంగానే ఉంటే బాల్య వివాహాలను పూర్తిగా ఆపడానికి మనకి ఇంక **50** సం!! సమయం పడుతుందని **UNICEF** అభిప్రాయ పడింది.

**15** నుండి **19** సం వయస్సు బాలికలు **77 %**  లైంగిక హింసకి గురి అవ్వుతున్నారని ఈ విషయంలో ప్రపంచంలో  భారత దేశం మూడవ స్థానంలో వుండడం పట్ల **UNICEF** ఆందోళన వ్యక్తం చేసింది

**ఇటివల ఢిల్లీ హైకోర్ట్  బాల్య వివాహాలపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వొక వైపు మన దేశం సాంకేతిక యుగం వైపున పరుగుతుండగా బాల్య వివాహాలు జరుగుతుండడం దారుణమని**

కారణాలు:
* బీదరికం
* వలసలు
* అభద్రత
* వరకట్నం
* మేనరికాలు
* నిరక్షరాస్యత
* సంప్రదాయాలు
* అధిక సంతానం
* కుల ప్రభావాలు
* బాల కార్మికులు
* ప్రేమ ప్రభావాలు

* మూడనమ్మకాలు
* ఖర్చుల పెరుగుదల
* సినిమా/ మీడియా ప్రభావాలు
* బయటవారికి ఆస్తులు పోతాయని
* వేదింపుల నుండి కాపాడుకోవాలని
* అడ పిల్ల అంటె బరువు అనే భావన
* రెండు కుటుంబాల మధ్య సంబందాలు కలుపుకోవడానికి
* వయసు  పై బడినవారువుండగానే పెళ్లి చూడాలని

ప్రభావం:

* శారీరక ఎదుగుదల లోపం
* మానసిక ఎదుగుదల లోపం
* ఆరోగ్య సమస్యలు
* శిశు మరణాలు
* మాతృ మరణాలు
* పిల్లల పోషణలో లోపం
* పుట్టిన బిడ్డలకి అనారోగ్యం
* కొన్ని సందర్భాలలో పిల్లలకి అంగవైకల్యం
* దంపతుల మధ్య అవగాహన లోపం
* ఆర్థిక సమస్యలు
* కుటుంబ కలహాలు
* నిర్ణయ అధికారం లేకపోవడం
* కుటుంబ హింస

# చట్టాల అమలులో వైఫల్యం

* Minimum Wages Act,
* Immoral Traffic (Prevention)]Act,
* Dowry Prohibition Act,
* Bonded labour System (Abolition)
* The Registration of Births and Deaths Act,
* Marriage Registration Act ,
* Child Labour(Prohibition and Regulation -amended )
* SC/ST (Prevention Of Atrocities)
* The Protection of Women From Domestic Violence Act,
* National Rural Employment Guarantee Act,
* Right To Education Act
* The Juvenile Justice Act(Care and Protection of Children)Amended
* Protection of Children from Sexual Offences Act,

ఇదొక వ్యక్తిగత సమస్యగా కాకుండ సామజిక సమస్యగా భావించి ప్రతి వొక్కరు బాల్య వివాహాలు జరగకుండా తమ వంతు ప్రయత్నం చేయడం ద్వార బాల్య వివాహాలను ఆపడమే కాకుండ బాలల హక్కులను కాపాడిన వారం అవుతాము.

## బాల్య వివాహాల నిరోధనకై కృషి చేయవలసిన వారు


సమాజం
మనమందరం

ప్రభుత్వ
యంత్రాంగం

Article 3(UNCRC)
ప్రకారం పిల్లలతో
సంబంధం వుండే
అన్ని సంస్థలు

వివాహ తంతులో పాల్గొనే
వారు
పూజారులు, ఖాజీలు, పాస్టర్లు
హాల్ యాజమాన్యం
తదితరులు

# బాల్యవివాహం నిలుపుటకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన అంశాలు


: సప్తపది :

పవిత్రమైన వివాహ సంస్కారాన్ని అనుసరించి వరుడు వధువు యొక్క చేతిని తన చేతనిదుకొని వేసె ఈ ఏడడుగులు విష్ణుమూర్తి కృపాకటాక్షముతో ప్రతి అడుగు వారికి శుభాభ్యుదయాలను కలిగిస్తుంది.

TO NOURISH EACH OTHER
పరస్పరంఆరోగ్యాన్నికాపాడుకుంటూ

TO GROW TOGETHER IN STRENGTH
సమన్వయంతో శక్తిని పుంజుకుంటూ

TO SHARE OUR JOYS AND SORROWS
సుఖ దు:ఖాలను పంచుకుంటూ

TO PRESERVE OUR WELTH
సంపదను రక్షించుకుంటూ

TO CARE FOR OUR CHILDREN
సంతాన సంరక్షణచూసుకుంటూ

TO REMAINFRIENDS, LIFE LONG
ఆజన్మాంతం స్నేహబంధాన్ని వీడకుండా

TO BE TOGETHER FOREVER
సర్వదా, సర్వదా ఏకమై ఉంటూ

మా తండ్రియగు కీ.శే. గొర్రెకంటి లక్ష్మయ్య గారి ఆశీస్సులతో

వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రిక

మత్ ప్రథమ పుత్రిక

చి॥ల॥సౌ॥ [redacted]

వివాహము

చి॥ [redacted] తో

(కీ.శే. బేగంపేట [redacted] ఇస్నాపూర్ గారి ప్రథమ పుత్రుడు)


: కళ్యాణవేదిక :
వరుని గృహమున
గ్రా. లక్డారంగేట్
మం. పటాన్‌చెరు, జి. సంగారెడ్డి.

ఆహ్వానించువారు

శ్రీమతి&శ్రీ. [redacted]

గ్రా. సిద్ధాపూర్, మం. సదాశివపేట, జి. సంగారెడ్డి.

[redacted]


BONAFIDE CERTIFICATE

Admission No. 7003 Date : 26-2-2015

This is to certify that Master / Kumari [redacted]

S/o., D/o. [redacted] is / was a Bonafide student of this Institution. He/She studying / studied from Class VI (Sixth) Year 02-7-2012 to Class VIII (Eight) Year 2014-15 During his /her study period his / her character was found Good.

His / Her date of birth according to School Admission register is 20-01-2000

Twenty January Two thousand —

Gazetted Head Mistress
Z. P. Girls High School
SADASIVPET, Medak Dist.

Head Master / Principal

శుభలేఖ, వయస్సు నిర్ధారణ పత్రాలు సేకరించడం

# ఉన్నత అధికారులకి, మేజిస్ట్రేట్, DLSAకీ వ్రాతపూర్వకంగా తెలియచేసి పెళ్లి ఆపు ఉత్తర్వులను పొందడం

CENTRE FOR ACTION RESEARCH AND PEOPLES DEVELOPMENT

To
The Revenue Divisional Officer,
Medak Revenue Division
Medak.

24th February 2014

Respected Madam.

Sub: information about child marriages in Hatnoora Mandal and Shivampet Mandal.

Greetings from CARPED & Medak Child Help Line 1098!

We are running two help lines in the District, they are "CHILD HELP LINE" focusing on care and protection of children and another help line is "AAYUSHMAANBHAVA" promoting institutional care in Govt. Hospitals, enhance health care services to reduce IMR & MMR.

We have been informed that, 2 girls in different villages are forced for marriages. These child marriages are planned to be performed in Hotnoora Mandal and Shivampet Mandal. Our team members visited both the villages, met Head masters and collected the certificates for age proof and also conducted preliminary enquiry and have come to know that Ch Pramila taken TC from the school and her father migrated to Kasala village of Hatnoora Mandal. (We have enclosed age proof certificates for your kind information)

We have informed the Thasildhar of Hatnoora Mandal (Child Marriages Prohibition officer – as per G.O. MS No 13)

As part of outreach services our team members visited Jagge Thanda, Ratnapur GP of Shivampet Mandal and noticed that four child marriages are fixed and will be performed in April 2014.

These girls are minors and a marriage for these girls is a violation of child rights, Child Marriages Prohibition Act does not permit this. Child marriages are a curse for many girls and restrict her development.

Details are:

| Minor girl's Name | Parents | Age | Village | Planned date of Marriage |
|---|---|---|---|---|
| Malgula Navaneetha | Narashimluu & Buchhamma | 14 years (13th March 1999 - as per the school records, studying in 9th Class in ZPHS) | Vaddepally, Hatnoora (M) | 27th February 2014 |
| Ch Pramila | Krishna | 14 years (1st April 1999 - as per the school records, 9th class dropout from ZPHS) | Nagara, Hatnoora (M) | 20th March 2014 |
| Jarapula Rani | Pari Lal & Lakshmi | 14 years (never enrolled) | Jagge Thanda, Ratnapur GP, Shivampet (M) | April 2014 |
| R Kavitha | Balu & Lakshmi | 14 years ( studying 10th class in Kasturba Gandhi Balika Vidyalayam | Jagge Thanda, Ratnapur GP | April 2014 |

ఉత్తర్వుల కొరకు అర్జీ

DISTRICT LEGAL SERVICES AUTHORITY
Nyaya Seva Sadan, Courts Complex,
Sangareddy-502 001, District Medak,

Dis.No. 274 /DLSA/SRD/2014

Date: 20 .03.2014

From:
Shaik Razak Uz Zama,
Senior Civil Judge,
FAC Secretary,
District Legal Services Authority,
Medak at Sangareddy.

To:
The Station House Officer,
Police Station – Sangareddy (Rural),
Medak District.

SUB: District Legal Services Authority, Medak at Sangareddy – Child Marriage on 20.3.2014 at Ganesh Temple, Ganeshgadda, Kandi (V), Sangareddy (M) – Necessary action and report – Reg.

REF: Letter dated: 20.03.2014 of the Director, Centre For Action Research And People's Development.

* * *

This office has received a letter from Sri M.S.Chandra, Director, Centre For Action Research And People's Development (a Non-Governmental Organization) vide reference cited, informing that marriage of a minor girl is going to be performed at Ganesh Temple, Ganeshgadda, Kandi Village, Sangareddy Mandal, Medak District on 20.03.2014 at 11:00 A.M., details of which are as below:

Minor girl's name - Uma Rani (Date of Birth: 17.8.1998)

Parents' names - Balraj and Suvarna,
R/o Chinnapur (V), Kandi Gram Panchayat.

Place of marriage - Ganesh Temple, Ganeshgadda.

Marriage Date & Time - 20.3.2014 at 11:00 A.M.

As such, you are requested to take necessary action in this regard and submit the action taken report to this office immediately.

20/3

Senior Civil Judge,
FAC Secretary,
District Legal Services Authority,
Medak at Sangareddy

DLSA నుండి ఉత్తర్వు





గ్రామ స్థాయిలో విచారణ


నిజ నిర్ధారణ సంబంధిత అధికారులతో

ఒక వేల సమయ లేకపోవడంతో సేకరించడం కుదరకపోతే గ్రామములో విచారణ చేపట్టడం
తసీల్దార్, W & C W D, పోలీస్ అధికారుల సహాయం తప్పనిసరి అంతే కానీ విడిగా పోరాదు.





పాఠశాల లో మరియు తాసిల్ కార్యాలయంలో పత్రాల పరిశీలన



Date: 24-02-2016

శ్రీయుత, గౌరవనీయులైన కలెక్టర్ మెదక్ జిల్లా సంగారెడ్డి గార్కి

అయ్యా!

విషయము: బాల్య వివాహము నిలుపుదల

నేను అనగా [redacted] S/o [redacted] నేను వ్యవసాయదారుడను. నా కూతురు [redacted] వివాహము [illegible] తేది 26.02.2016 [illegible] వివాహము చేయ నిశ్చయించుకున్నాను.

నేను, గ్రామసర్పంచు, ఉపసర్పంచు, వార్డు మెంబర్లు మరియు సెక్రటరీ గార్లు, [illegible] C.P.D.O గారు DCPO గారు Child Line Director గారు మరియు స్థానిక V.R.O గారు Pulkal police Station పోలీసు సిబ్బంది గారి సమక్షంలో వ్రాసి ఇస్తున్న హామీ పత్రం ఏమనగా నా కూతురు వయస్సు 18 సం॥లు నిండిన తర్వాతనే వివాహము చేస్తానని వ్రాసి ఇస్తున్నాను. దీనికి భిన్నంగా జరిగినట్లయితే శాఖాపరమైన, చట్టపరమైన విచారణకు లోబడి ఉంటాను.

ఇట్లు
[illegible]
Mobile No- 8897070166

సాక్షులు

1. M. Ramakrishna
2. (Shiva)
3. VRO
4. (Upa Sarpanch)





**చట్ట ప్రకారం ఇరువురికి నిర్ధారణ వయస్సు వచ్చే వరకు పెళ్లి చేయమని ఇరు వర్గాల నుండి మరియు సాక్షులత సహా హామీ పత్రం తీసుకోవడం.**

# బాల్య వివాహ నిషేధ చట్టం -2006

**Section 2A:** ప్రకారం వివాహానికి మగవారి  వయస్సు**21** సంత్సరములు,

ఆడవారి వయస్సు **18** సంత్సరములు పూర్తి కావాల్సిందిగా  పేర్కొనబడింది.

**Section 5:** ప్రకారం బాల్య వివాహం చేసే వ్యక్తి తాను చేస్తున్నది బాల్యవివాహం
కాదని రుజువుచేయలేని పక్షంలో  జైలు శిక్ష, దానితోబాటు జరిమానా విధించవచ్చు.

**Section 6:** ప్రకారం బాల్య వివాహం చేయడానికి తల్లిదండ్రులు లేదా ఆ పిల్లల సంరక్షకులుఅనుమతిస్తున్నా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా, వారికి కూడ శిక్ష విధించవచ్చు.

ఉత్తర్వును ఉల్లఘించిన, వ్యతిరేకించిన, బాలికను చట్టపరమైన రక్షణ నుండి మభ్యపెట్టి తీసుకువెళ్ళిన, మోసపూరితమైన చర్యలకు పాల్పడినా, పెళ్లి పేరుతో అమ్మేసిన, ఇతర ప్రాంతాలకి తరలించిన  అటువంటి పెళ్లి చెల్లదని ప్రకటిస్తారు.

**Section 13:** ప్రకారం బాల్య వివాహం జరగకుండా ఆపే ఉత్తర్వులు జారి చేసే అధికారం కోర్ట్ లకి వుంది. బాల్య వివాహం జరిపించిన, ప్రోత్సహించిన, సహకరించిన, హాజరైన బాల్య వివాహం జరుగుతుందని తెలిసి అధికారులకి  తెలియచేప్పక పోయిన ప్రోత్సహించినట్టే అవుతుంది ఈ  చట్టం ప్రకారం వారిని శిక్షించవచ్చు.

## బాల్య వివాహం జరిపించడం బేయిలు లేని నేరం

**Section 15:** ప్రకారం 2 సంవత్సరముల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించవచ్చు.
అదే ప్రకారం బాల్య వివాహం చేయడానికి తల్లిదండ్రులు లేదా ఆ పిల్లల సంరక్షకులు అనుమతిస్తున్న, నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాన్ బెయిలబుల్ నేరంగా పరిగణిస్తు వారికి ఇదే శిక్ష విధించవచ్చు. అయితే ఆడవారికి మాత్రం జైలు శిక్ష నుండి మినహాయింపు నిచ్చారు.

**Section 16(2)** ప్రకారం బాల్య వివాహ నిరోధక అధికారులకు **(CMPO)** ప్రతిపారులు ముఖ్యంగా ఉపాద్యాయులు, పోలీసులు, పంచాయితీ సభ్యులు(ఒక వేళ ప్రోత్సహించిన సహకరించక పోయినా వారి సభ్యత్వం రద్దుఅవుతుంది) సహకరించాలి.

పోలీసు అధికారులుకు పిర్యాదు అందిన వెంటనే **IPC section 151** క్రింద **FIR** నమోదు చేసి జ్యుడిషియల్/యగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలి.

**Section 3(1)** ప్రకారం బాల్య వివాహం జరిగిన అనంతరం రద్దు చేయవచ్చు మరియు చెల్లనివిగా ప్రకటించవచ్చు.

**JJ act Sec 2-(12)** ప్రకారం కూడ కేసు నమోదు చేయవచ్చు

**Section 3(3)** ప్రకారం బాల్య వివాహం జరిగిన పిల్లలు ఎవరైనా సరే మెజారిటీ వయస్సు వచ్చిన తరువాత **2** సం!! లోపు బాల్య వివాహం రద్దు చేయమని కోరవచ్చు.

**Section 4(1)** ప్రకారం బాలిక తిరిగి పెళ్లి చేసుకునే వరకు ఆమె భర్త (మేజర్ అయినట్లైతే) ఆమెకి మనోవృత్తి మరియు మళ్లీ పెళ్లి చేసుకోవడానికి ఖర్చులు చెల్లించాలి, పెళ్ళిలో తీసుకున్న కట్న కానుకలు కూడ వెనక్కి ఇవ్వాలి, ఒక వేల భర్త మైనర్ అయితే అతని సంరక్షకుడు ఆ మొత్తం చెల్లించాలి.
భర్త, అతని తల్లితండ్రులు వల్ల ఎలాంటి హింసకి గురి కాకుండ ఆశ్రయం మరియు భరణం పొందవచ్చు

**(DV act 2005** సహాయం ద్వారా తీసుకోవచ్చు)

బాల్య వివాహ నిరోధక చట్టం అమలు పరుచుటకు అన్ని రకాల చర్యలు చేపట్టాలి/ భాద్యత వహించాలి.

బాల్య వివాహాల నిరోధనకై అన్ని రకాల చర్యలు చేపట్టడం బాల్య వివాహాల నిరోధక మరియు జరిగిన బాల్యవివాహాల వివరాల నమోదు.

మౌఖీకంగా,టెలిఫోన్ ద్వార, మెయిల్ ద్వార, ఫ్యాక్స్ ద్వార,ఉత్తరం ద్వార లేదా వ్రాత పూర్వకంగా బాల్య వివాహం గురించి తెలిసిన సమాచారం లేదా వారి దృష్టికి వచ్చిన, ప్రచార సాధనల ద్వారా తెలిసిన సమాచారం అందించిన వారి విషయం గోప్యత పాటిస్తూ పోలీస్ మరియు ఇతర సంబంధిత అధికారుల సహాయంతో చర్యలు చేపట్టాలి.

ఫిర్యాదు ఆధారంగా వారు ఎవరినైనా విచారించ వచ్చు,తాఖీదు జారీ చేయవచ్చు, సంబంధిత పాత్రలను పరిశీలించవచ్చు

నోడల్ అధికారులు

**కమిషనర్**

**డైరెక్టర్**

**జిల్లా కలెక్టర్**

**సబ్ కలెక్టర్**

**ఆర్.డి.ఓ(R D O)**

దేవదాయ,విద్య,వైద్య,గ్రామీణ అభివృద్ధి,పంచాయత్ రాజ్,మహిళా శిశు సంక్షేమ,పోలీస్,వయోజన విద్య, ప్రజా ప్రాయోజనాల మరియు తదితర శాఖల సమన్వయంతో ఆరు నెలలు దాటకుండా రాష్ట్ర/జిల్లా/డివిసన్ స్థాయిలో సమీక్షించడం,

బాల్య వివాహ నిరోధక అధికారుల పని తీరు పై సమీక్షించడం,

బాల్య వివాహ నిరోధక చట్టం అమలు పరుచుటకు అన్ని రకాల వనరులు మరియు సహాయం అందించడం

మండల స్థాయి
పోలీసులకి తెలియచేయడం.
తహసిల్దార్
సూపర్ వైసర్

జిల్లా స్థాయి
CDPO(W&CWD)
ఆర్.డి.ఓ(R D O)
జిల్లా కలెక్టర్
DLSA- జిల్ల న్యాయ  సేవా సదన్

# విస్తృత స్థాయిలు అవగహణ కల్పించడం

గ్రామస్తులకు, పెద్దలకి, తల్లితండ్రులకి యువతకి, కిశోర బాల బాలికలకి, ఉపాధ్యాయులకి, జిల్లా/మండల్/గ్రామ సమఖ్యలకి, ఎన్నుకోబడిన సభ్యులకి, కల్యాణ మండపం నిర్వాహకులకి, వివాహ తంతులో పాల్గొనే (సన్నాయి, వంట వారికీ తదితరులకు ) మరియు వివాహం జరిపించు మత పెద్దలకి చట్టం అవగహణ కల్పించడం.

అన్ని భాషలతో కరపత్రాలు/గోడ పత్రికల, హెల్ప్ లైన్ ఫోన్ నంబర్లు తెల్పడం బాల్య వివాహాల నిరోధక అధికారుల వివరాలు తెల్పడం

బాల బాలికల సంఘాలతో, జిల్లా, మండల్ గ్రామ సమఖ్యలతో తరుచు సమావేశాలు నిర్వహించడం,

ప్రచార సాధనాల సహాయం తీసుకోవడం,

కళాజాతుల ద్వారా, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం.